సాక్షి
పశ్చిమగోదావరి
ఆదివారం । 26 । ఫిబ్రవరి । 2023



పీహెచ్‌సీ తనిఖీ

తాడేపల్లిగూడెం రూరల్: వెంకట్రామన్నగూడెం పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ డి.మహేశ్వరరావు తనిఖీ చేశారు. మెరుగైన వైద్య సేవలందించాలని సిబ్బందికి సూచించారు.



నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చిన వెంకన్న నిత్యాన్నదాన ట్రస్టుకు జంపకుమార్ వినయ్‌బాబు (అనకాపల్లి) శనివారం రూ.51,116ను విరాళంగా అందజేశారు.

శ్రీవారి సన్నిధిలో ఊహ



ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్నను సినీ నటి ఊహ శనివారం దర్శించుకున్నారు. శ్రీవారిని దర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

న్యూస్‌రీల్

రక్షణ రంగంలో భారత్ ముందంజ



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శాస్త్రవేత్త

సాక్షి, భీమవరం: రక్షణ రంగానికి సంబంధించిన 80 శాతం ఉత్పత్తులు భారత్‌లోనే తయారవుతున్నాయని దీనికి మేకిన్ ఇండియా ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తిదాయకమని డీఆర్‌డీఓ శాస్త్రవేత్త డాక్టర్ బీవీ రవికుమార్ అన్నారు. స్థానిక ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో రెండు రోజుల పాటు జరిగే 'అపూర్వ 23' కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వృద్ధి సాధించడంతో పాటు విదేశాలకు సైతం రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి దేశం చేరిందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతిరాజు మాట్లాడుతూ ఇటీవల ఒక పరిశ్రమ తమ కళాశాలకు చెందిన 107 మంది విద్యా ర్థులను ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక చేసిందన్నారు. కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సహాయం



ముద్దాయిలతో మాట్లాడుతున్న జడ్జి ధనరాజు

సాక్షి, భీమవరం: పట్టణంలోని ప్రత్యేక కారాగారాన్ని రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ధనరాజు శనివారం తనిఖీ చేశారు. రాజీ చేయడానికి వీలున్న కేసుల వివరాలు పరిశీలించారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్థోమత లేని వారికి మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని పొందే అవకాశముందని చెప్పారు. వచ్చేనెల 18న జరిగే లోక్ అదాలత్‌లో కుటుంబ తగాదాలకు సంబంధించిన జైలు ముద్దాయిల కేసులు కూడా పరిశీలిస్తారన్నారు. ఇన్‌చార్జ్ జైలు పర్యవేక్షణాధికారి కుమారస్వామి పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ హోమం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

పెనుగొండ: అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలోని వాసవీ శాంతి థాంలో శనివారం వాసవీ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తమిళనాడుకు చెందిన భక్తులు 90 అడుగుల వాసవీ మాతకు, మరకత శిల వాసవీ మాతకు అభిషేకాలు, అర్చనలను నిర్వహించి హోమం చేశారు.

శ్రీనివాసా.. గోవిందా



శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచి ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ కనిపించింది. ఆలయ తూర్పు రాజగోపుర ప్రాంతంతో పాటు అనివేటి మండపం, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం, టికెట్ కౌంటర్లు, కేశఖండనశాల ఇతర విభాగాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వరకు క్షేత్రంలో భక్తుల తాకిడి కొనసాగింది.

విజయకేతనం.. ఫలితం పదిలం

- టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణ
- 40 రోజులపాటు అమలు
- ఒత్తిడిని జయించేలా తర్ఫీదు
- నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. కరోనా విపత్తు అనంతరం విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు మరింత క్షీణించి ఫలితాల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వెనుకబడింది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి జిల్లా విద్యాశాఖ తీవ్ర కసరత్తు చేసింది. ఈ దిశగా సబ్జెక్టు నిపుణులు, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు ప్రతినిధులు 'విజయకేతనం' పేరుతో ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు. 40 రోజులపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు అకుంఠిత దీక్షతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడంతో పాటు కనీసం 50 శాతం మార్కులు సాధించేలా కార్యాచరణ రూపొందించారు. ఏప్రిల్‌లో పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న దృష్ట్యా విజయకేతనం కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయడానికి డీవైఈఓలు, ఎంఈఓలు, హెచ్‌ఎంలు,

జిల్లా	పాఠశాలలు	విద్యార్థులు
ఏలూరు	261	24,284
పశ్చిమగోదావరి	226	12,782
మొత్తం	487	37,066

ఉపాధ్యాయులు సంసిద్ధులయ్యారు. ఈనెల 20వ తేదీ నుంచి వచ్చేనెల 31 వరకు అమలు చేసేలా కార్యాచరణ రూపొందించారు. ఈ మేరకు విద్యార్థులను ఆశావహ దృక్పథంతో పరీక్షలకు సమాయత్తం చేస్తున్నారు.



విజయకేతనం కార్యాచరణ ప్రణాళికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఉమ్మడి జిల్లాలో.. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 487 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 37,066 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. అలాగే సుమారు 270 ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 14,800 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లోనూ విజయకేతనం కార్యాచరణ అమలుచేయాలని అధికారులు సూచించారు.

విజయకేతనంలో ప్రధాన అంశాలు

- 30 నుంచి 40 శాతం మంది విద్యార్థులు ఒక సబ్జెక్టులో 50 నుంచి 100 ప్రశ్నలు మాత్రమే చదవగలుగుతున్నారు. వారికి తక్కువ పనిభారాన్ని ఇవ్వడం ద్వారా ఒత్తిడి నుంచి బయటపడేలా చేయడం.
- వీరితో రోజుకు రెండు ప్రశ్నలు, 10 బిట్లు చదివిస్తారు.
- ఏ రోజు ఏ ప్రశ్న చదవాలి అన్నది తేదీ వారీగా కార్యాచరణ రూపొందించారు. ఏ రోజు అభ్యసన అదే రోజు పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే.
- తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించి విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలి.
- ఉపాధ్యాయులు సెలవులో ఉన్నా స్వచ్ఛందంగా పాఠశాలకు వచ్చి టైమ్‌టేబుల్ అమలు చేసేలా ప్రధానోపాధ్యాయులు ప్రోత్సహించాలి.
- ఉపాధ్యాయుల్లో ఒత్తిడి భావం కలగకుండా



శనివారపుపేట పాఠశాలలో విద్యార్థులను చదివిస్తున్న ఉపాధ్యాయుడు

ప్రేరణ కలిగించాలి.

- ప్రశ్నలను అప్పజెప్పించుకోవడంతో పాటు విద్యార్థులతో చూడకుండా రాయించాలి.
- ప్రత్యేకంగా ప్రతి సబ్జెక్టులో విజయకేతనం పేరుతో పుస్తకాలు పెట్టించాలి.
- తరగతి గదిలో విద్యార్థులు ఎక్కువ మంది ఉంటే బాగా చదివే విద్యార్థులను లీడర్స్‌గా నియమించి వెనుకబడిన విద్యార్థుల బాధ్యతలను (అప్పజెప్పించుకోవడం, రాయించడం) అప్పగించాలి.
- వచ్చేనెలలో ఎఫ్‌ఏ 4 పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఆ సిలబస్‌ను కార్యాచరణ ప్రణాళికలో ముందుగా ఇచ్చారు.
- అలాగే ఎఫ్‌ఏ 4 పరీక్షలతో పాటు ప్రీ పబ్లిక్ పరీక్షల తేదీల్లో వీలును బట్టి కార్యాచరణను మార్చుకున్నా వచ్చేనెల 31 నాటికి 40 రోజుల కార్యాచరణను విధిగా పూర్తిచేయాలి.
- సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు ఇద్దరు ఒక్కో డివిజన్‌ను దత్తత తీసుకుని కార్యాచరణ అమలు తీరును పరిశీలించాలి.
- కార్యాచరణ అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

ఆత్మవిశ్వాసం నింపేలా..



చదువులో వెనుకబడిన విద్యార్థుల్లో విజయకేతనం కార్యక్రమం ద్వారా ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నిస్తున్నాం. విద్యార్థులపై సిలబస్ భారంతో పాటు ఒత్తిడిని కూడా తగ్గించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం. ప్రతి సబ్జెక్టులో సుమారు 100 ప్రశ్నలు చదివించడం ద్వారా ప్రతి విద్యార్థీ ఉత్తీర్ణుడయ్యేలా ఉపాధ్యాయుల మద్దతు వారికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం.

– ఎస్‌వీ రవిసాగర్, జిల్లా విద్యాశాఖాధికారి, ఏలూరు

నేటి నుంచి 'జనరల్' ప్రాక్టికల్స్

96 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా జనరల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా ఆదివారం నుంచి ప్రారంభమవుతాయని ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కె.చంద్రశేఖర బాబు ఓ ప్రకటనలో తెలిపారు. 96 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, అలాగే ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల రెండో స్పెల్ కూడా ప్రారంభమవుతుందని, వీటి కోసం 33 కేంద్రాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. పరీక్షలకు మొత్తం 24,109 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. వీరిలో ఏలూరు జిల్లా నుంచి 2,850 మంది బైపీసీ విద్యార్థులు, 5,570 మంది ఎంపీసీ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో 2,778 మంది బైపీసీ విద్యార్థులు, 9,273 మంది ఎంపీసీ విద్యార్థులు, తూర్పుగోదావరి జిల్లాలో 1,160 మంది బైపీసీ విద్యార్థులు, 2,478 మంది ఎంపీసీ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్లలో సూచించిన తేదీల్లో పరీక్షకు అరగంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు, స్క్వాడ్‌లను నియమించామని పేర్కొన్నారు.

వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు

ద్వితీయ సంవత్సరం సైన్స్ (జనరల్) ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బీఐఈఏపీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని చంద్రశేఖరబాబు తెలిపారు. విద్యార్థులు తమ ప్రథమ సంవత్సర టికెట్ నంబర్ లేదా పదో తరగతి హాల్‌టికెట్ నంబర్, ఆధార్ కార్డు నంబర్‌తో హాల్‌టికెట్ పొందవచ్చని పేర్కొన్నారు.

8 నుంచి టెన్త్ ప్రీ ఫైనల్స్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు వచ్చేనెల 8వ తేదీ నుంచి 16 వరకూ 10వ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏలూరు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి ఎస్‌వీ రవిసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. 4వ ఫార్మేటివ్ పరీక్షలకు బదులుగా వీటిని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ పరీక్షకు ముందు ఆన్‌లైన్‌లో ఈ మెయిల్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు/ మండల విద్యాశాఖాధికారులకు ప్రశ్నాపత్రాలు పంపుతుందని, టైంటేబుల్ ప్రకారం పరీక్షలను నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

నిరుద్యోగులకు వృత్తి శిక్షణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రధాన మంత్రి కౌశల్ వికాస యోజనలో భాగంగా నిరుద్యోగ యువతకు టూవీలర్ సర్వీస్ టెక్నీషియన్ కోర్సులో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వ డీఎల్‌టీసీ/ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఉగాది రవి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం సమీపంలోని తమ కళాశాలలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. 10వ తరగతి, ఉత్తీర్ణులైన లేదా అనుత్తీర్ణులై 15 నుంచి 45 ఏళ్లలోపు వారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, మరిన్ని వివరాలకు సెల్ 8332836944లో సంప్రదించాలని కోరారు.

హాస్టల్ విద్యార్థులకు శుభవార్త

- డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ జీఓ
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు
- విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షం

సాక్షి, భీమవరం: రాష్ట్రంలో విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా నిలుస్తోంది. తాజాగా హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచుతూ జీఓలను విడుదల చేసింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే జూన్ 1 నుంచి పెంచిన చార్జీలు అమలులోకి వస్తాయి. ఇందుకోసం అదనంగా డైట్ చార్జీలకు రూ.132 కోట్లు, కాస్మోటిక్ చార్జీలకు రూ.48 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, తదితర సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం 2012లో మెస్ చార్జీలను పెంచింది. గత ఎన్నికలకు ముందు (2018) టీడీపీ ప్రభుత్వం హడావుడిగా నామమాత్రంగా డైట్ చార్జీలను పెంచినా అవి అమల్లోకి రాలేదు. నాటి నుంచి ఇప్పటివరకూ హాస్టల్ విద్యార్థులకు పాత చార్జీలనే అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.



భీమవరం బీసీ హాస్టల్‌లో భోజనం చేస్తున్న విద్యార్థులు

67 హాస్టళ్లు.. 2,500 మంది విద్యార్థులు

జిల్లాలో 38 ఎస్సీ, 29 బీసీ హాస్టళ్లలో సుమారు 2,500 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఎస్సీ హాస్టళ్లలో 1,251 మంది, బీసీ హాస్టళ్లలో 1,321 మంది ఉన్నారు. వీరందరికీ చార్జీల పెంపు వల్ల ప్రయోజనం కలుగుతుంది. అలాగే హాస్టళ్లలో చేరేందుకు పేద విద్యార్థులు మరింత ఆసక్తి చూపుతారని అధికారులు అంటున్నారు. పేదల చదువులకు అన్నివిధాలా అండగా ఉంటున్న సీఎం జగన్‌కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది



డైట్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచడం ద్వారా రానున్న విద్యాసంవత్సరం నుంచి వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం పెంచిన చార్జీలు వచ్చే జూన్ నుంచి అమలులోకి రానున్నాయి.

– జీవీఆర్‌కేఎస్‌ఎస్ గణపతిరావు, జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి, భీమవరం

డైట్ చార్జీలు ఇలా..

తరగతులు	ప్రస్తుతం	పెంపు
3,4 తరగతులు	రూ.1,000	రూ.1,150
5 నుంచి 10 తరగతులు	రూ.1,250	రూ.1,400
ఇంటర్ ఆపై..	రూ.1,400	రూ.1,600

కాస్మోటిక్ చార్జీలు

3 నుంచి 6 తరగతులు		
బాలురు	రూ.100	రూ.125
బాలికలు	రూ.110	రూ.130
7 నుంచి 10 తరగతులు		
బాలురు	రూ.125	రూ.150
బాలికలు	రూ.160	రూ.200
ఇంటర్ ఆపై..		
బాలురు	రూ.125	రూ.200
బాలికలు	రూ.160	రూ.250

ఏలూరులో ర్యాగింగ్ కలకలం

- పాలిటెక్నిక్ కళాశాలలో దారుణం
- జూనియర్లపై సీనియర్ల దాడి
- ఆలస్యంగా వెలుగుచూసిన సంఘటన

ఏలూరు టౌన్: ఏలూరులో ర్యాగింగ్ సంఘటనలు ఆలస్యంగా వెలుగుచూశాయి. నగర శివారు వట్లూరులోని ఓ పాలిటెక్నిక్ కళాశాలలో వారం క్రితం జూనియర్ విద్యార్థిపై సీనియర్లు ర్యాగింగ్ చేస్తూ అతడిపై దాడికి దిగారు. ప్రశ్నించేందుకు వెళ్లిన బాధిత విద్యార్థి బంధువులపై కూడా దాడికి దిగడం కొసమెరుపు. సీనియర్లతో రాజీపడకుంటే ప్రాణాలకు ప్రమాదం తప్పదంటూ స్వయంగా ఆ విభాగం హెడ్ బెదిరించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏం జరిగిందంటే..

వట్లూరులోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వారం కిత్రం ఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కొందరు వాలీబాల్ ఆడుకుంటున్నారు. అదే విభాగానికి చెందిన సీనియర్లు వచ్చి గ్రౌండ్ ఖాళీ చేయాలన్నారు. ఆట పూర్తవుతుందని వెళ్లిపోతామని జూనియర్లు చెప్పడంతో సీనియర్లు ఆగ్రహించి నలుగురు జూనియర్ విద్యార్థులను కొట్టారు. విషయాన్ని అధ్యాపకుల దృష్టి తీసుకువెళ్లగా సీనియర్లకు క్షమాపణలు చెప్పాలని, లేకుంటే కాలేజీకి రానివ్వరని బెదిరించారు. చేసేది లేక జూనియర్లు సారీ చెప్పారు.

ఒక విద్యార్థి టార్గెట్‌గా..

అలాగే మరోసారి ఒక జూనియర్ విద్యార్థిని సీనియర్ విద్యార్థులు నలుగురు .. సార్ రమ్మంటున్నారంటూ గ్రౌండ్‌లోకి తీసుకువెళ్లి చితకబాదారు. దీంతో బాధిత విద్యార్థి సత్రంపాడులోని తమ తల్లిదండ్రులకు విషయం తెలియజేశాడు. విద్యార్థి అమ్మమ్మ, మావయ్య వెళ్లి సీనియర్లను ప్రశ్నించగా.. తమనే అడిగేంత దమ్ము ఉందా.. అంటూ వారిద్దరిపైనా, బాధితుడిపైనా మరోసారి దాడి చేశారు. ఈ విషయం అధ్యాపకులకు చెప్పినా, హెచ్‌ఓడీకి తెలిసినా ప్రయోజనం లేదని బాధితులు వాపోతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. రాజీ చేసుకోకపోతే మీ అబ్బాయి ప్రాణాలకు ప్రమాదమని అధ్యాపకులు బెదిరించారని కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అసత్య కథనాలపై ఆగ్రహం



ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న దృశ్యం

దెందులూరు: నేరపూరిత, మోసపూరిత కథనాలు ప్రచురిస్తున్న ఈనాడు యాజమాన్యంపై శనివారం సానిగూడెం సర్పంచ్ శనపల్లి రామకృష్ణ (విష్ణు) ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడు కుట్లు పడేలా సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌పై దాడి చేస్తే కేసు పెట్టి అరెస్టు చేయకుండా ఏం చేస్తారని సర్పంచ్ విష్ణు ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్ ఏం చేస్తున్నారో.. రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని, రెండేళ్ల క్రితం ఫొటోలతో ఈనాడు పత్రిక మరోసారి అసత్య కథనాలు ప్రచురిస్తే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. మాజీ సర్పంచ్ నిట్టా లావాను, గ్రామస్తులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ జయప్రదం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు స్కిల్ హబ్‌లో డొమెస్టిక్ ఎలక్ట్రీషియన్ సొల్యూషన్ కోర్సును అభ్యర్థులు విజయవంతంగా పూర్తిచేశారని జిల్లా ఉద్యోగ, ఉపాధి అధికారి మధుభూషణ్ అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో మొదటి విడత నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డీఎల్‌టీసీ కళాశాలలో నిర్వహించారు. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రం, ఉద్యోగ నియామక పత్రాలు అందించారు.

గోవులను కొండపై విడిచిపెట్టొద్దు

ద్వారకాతిరుమల: శ్రీవారి గోసంరక్షణశాలకు దానంగా ఇచ్చేందుకు తీసుకొస్తున్న గోవులను కొందరు భక్తులు కొండపై విడిచి వెళుతున్నారని, ఇది సరైన విధానం కాదని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు అన్నారు. లంపీ స్కిన్ వ్యాధి కారణంగా గత అక్టోబర్ 1 నుంచి గోవులను స్వీకరించడం లేదని, దాంతో కొందరు తమ వెంట తీసుకొస్తున్న గోవులను కొండపై విడిచిపెట్టి వెళ్లిపోతున్నారన్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



పశ్చిమ గోదావరి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08816-221458 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష, రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే..

- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఆచంట	రూ. 605/-	ఉండి	రూ. 885/-
పాలకొల్లు	రూ. 580/-	తణుకు	రూ. 885/-
నరసాపురం	రూ. 845/-	తాడేపల్లిగూడెం	రూ. 930/-
భీమవరం	రూ. 865/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

కళకు జీవం పోస్తూ.. వారసత్వాన్ని కాపాడుతూ..

- బుర్రకథ కళాకారుల జీవన పోరాటం
- రోజురోజుకూ తగ్గుతున్న ఆదరణ
- ఆసక్తి చూపని రేపటి తరం
- ఇతర ఉపాధి అవకాశాల వైపు మళ్లుతున్న వైనం

'వినరా భారత వీరకుమారా.. విజయం మనదేరా..' ఈ చరణం వింటే ఠక్కున గుర్తుకొచ్చేది బుర్రకథే. ఆకట్టుకునే ఆహార్యం.. అరుదైన కథన శైలి.. విశిష్ట విశ్లేషణలు.. మధ్య మధ్యలో హాస్య చతురత.. వీక్షకులకు ఆసక్తి కలిగించే సంభాషణలు.. దాదాపు కాకతీయుల కాలం నుంచి విశేష ప్రజాదరణ పొందుతున్న బుర్రకథ కళారూపం విశిష్టతలు ఇవి. ఎంతో కాలం పాటు ప్రజాదరణతో ఒక వెలుగు వెలిగిన బుర్రకథ కళారూపానికి నేడు రోజురోజుకూ ఆదరణ తగ్గిపోతోంది. సాంకేతికత అభివృద్ధి చెందిన తరుణంలో సెల్‌ఫోన్లలోనే ప్రపంచమంతా అందుబాటులోకి వచ్చేయడంతో వీటిపై ఆసక్తి సన్నగిల్లుతోంది. అయినా కళపై ఎనలేని మమకారంతో పెద్దల నుంచి వచ్చిన వారసత్వాన్ని కాపాడుకుంటూ దానికి జీవం పోస్తున్నారు నేటి కళాకారులు.

సాక్షి, పశ్చిమగోదావరి డెస్క్ : శివరాత్రి, శ్రీరామనవమి, వినాయకచవితి, దసరా.. ఇది పండుగైనా.. ఉత్సవమైనా.. వివిధ కళారూపాలతో ఆడిపాడి ఉత్సాహంగా కార్యక్రమాలు నిర్వహించడం ఉభయ గోదావరి జిల్లాల్లో కొనసాగుతున్న సంప్రదాయం. రెండు ఉమ్మడి జిల్లాల్లోనూ ఆలయాలు పెద్ద సంఖ్యలో ఉండటం, ఏటా పండుగలు, అమ్మవార్ల ఉత్సవాల పేరిట ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ కార్యక్రమాల కోసం వివిధ కళారూపాలను ఏర్పాటు చేసి హంగూ ఆర్భాటాలతో కార్యక్రమాలు చేస్తుంటారు నిర్వాహకులు. అదే నేటికీ ప్రాచీన కళలైన బుర్రకథ వంటి వాటికి ఊపిరి పోస్తుండగా, ఆయా కళారూపాలను నమ్ముకున్న కళాకారులకు అరకొరగా అయినా ఉపాధి అవకాశాలు అందిస్తోంది. దీనికితోడు ప్రభుత్వ పథకాలపై ప్రచారానికి, వివిధ ఉత్పత్తుల ప్రచారం కోసం వివిధ వ్యాపార సంస్థలు కూడా బుర్ర కథల కళాకారులను వినియోగిస్తున్నాయి.

ఉభయగోదావరి జిల్లాల్లో సుమారు 500 మంది కళాకారులు...

ఉభయగోదావరి జిల్లాల్లో కలిపి సుమారు 500 మంది కళాకారులు బుర్రకథ కళారూపంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఎక్కడ ప్రదర్శన ఉంటే.. అక్కడికి వీరి బృందం తరలివెళతారు. ప్రదర్శనలు ఉన్నన్ని రోజులూ అక్కడే ఉంటారు. తమతో పాటు ప్రదర్శనకు అవసరమైన ప్రత్యేక వస్త్రాలు, పరికరాలు తీసుకెళతారు. ప్రదర్శనల్లో సాధారణంగా సమకాలీన అంశాలే వారి కథా వస్తువులుగా ఉంటాయి. దేవతా కథలు, పౌరాణిక, జానపద కథలు, చరిత్రకారులు, ఉద్యమకారుల వీర చరిత్రలే ఎక్కువ. పల్నాటి యుద్ధం, బొబ్బిలి యుద్ధం, సత్య హరిశ్చంద్ర కథ, అల్లూరి సీతారామరాజు, భక్త ప్రహ్లాద, సీతారామ కల్యాణం, వీరాభిమన్యు తదితర కథాంశాలను వీరు అద్భుతంగా పండిస్తారు. మరికొంతమంది కళాకారులు మారుతున్న కాలానికనుగుణంగా అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను ఉపయోగించుకొని తమ బుర్రకథలను వీడియోలుగా రూపొందించి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తూ ఆదాయం పొందుతున్నారు.

స్ఫూర్తి ప్రదాత షేక్ నాజర్...

బుర్రకథలకు మాన్యత కల్పించి పద్మశ్రీ బిరుదు సంపాదించుకున్నవారు షేక్ నాజర్. ఆయనే తమకు స్ఫూర్తి ప్రదాత అంటారు నేటి కళాకారులు. పేరును బట్టి ఆయన ఇస్లాం మతానికి చెందిన వారైనా చెప్పిన కథల్లో ఎక్కువ భాగం హిందూ దేవతలకు చెందినవే. ఆయనకు ఎందరెందరో ఏకలవ్య శిష్యులు. బుర్రకథనే జీవనాధారం చేసుకొని వారంతా బతుకుతున్నారు. నాజర్ పల్నాటి యుద్ధం, బొబ్బిలియుద్ధం బహుళ ప్రచారం పొందాయి. తెనాలి నుంచి ప్రస్థానం ప్రారంభించిన షేక్ నాజర్‌కు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నిడదవోలుకు చెందిన అచ్యుత రామయ్యకు కర్నూలులో ఒకే వేదికపై సూర్యవంక, చంద్రవంకలు ఇచ్చి గౌరవించడం విశేషం.



ఆదాయం అరకొరే...

బుర్రకథ ఒక్కో ప్రదర్శన సుమారు మూడు గంటలు ఉంటుందని, ఇందుకు గాను రూ.4 నుంచి రూ.5 వేల వరకు ఇస్తుంటారని తాడేపల్లిగూడేనికి చెందిన కళాకారుడు యడవల్లి దుర్గాప్రసాద్ తెలిపారు. బుర్రకథలకు ఆదరణ తగ్గడంతో అవకాశాలూ తక్కువగా వస్తున్నాయని, వచ్చిన అరకొర సొమ్ముతోనే రోజులు గడుపుకోవాల్సిన పరిస్థితి ఉందని వివరించారు. కళలను నమ్ముకుని బతుకుతున్న తాము.. కరోనా సమయంలో అవకాశాలు లేక ఎదుర్కొన్న ఇబ్బందులు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రదర్శనా విధానం



బుర్రకథ ముగ్గురు ప్రదర్శకులతో నిర్వహిస్తారు. వీరిని కథ, రాజకీయం, హాస్యం అని పిలుస్తారు. మధ్యలో ఉండే కథకుడు పాడేదానికి, చెప్పే దానికి ఇటూ అటూ ఉన్న ఇద్దరూ 'తందాన తానా' అని వంత పాడతారు. బుర్రకథ బృందంలోని ముగ్గురిలో కథకుడే ప్రధానం. ఈ పాత్ర పోషించే వ్యక్తికి మాటా, ఆటా, పాటా బాగా తెలిసి ఉండాలి. ఇక కథ సంగతి సరేసరి. అతని/ఆమె వేషధారణ కూడా రంగుల అంగరఖా, తలపాగా, నడుము గుడ్డ, ముత్యాల గొలుసు, కాలిగజ్జెలతో కనుల పండువగా ఉంటుంది. రెండో వ్యక్తిని రాజకీయం అంటారు. కథ చెప్పేటప్పుడు ముఖ్య కథకుడికి అండగా ఉండి సహకరించడమే ఇతని ముఖ్య బాధ్యత. ముఖ్య కథకుడు ఎక్కువగా పాటలతో కథను చెబుతుంటే మధ్యలో వచనం వచ్చినప్పుడల్లా సీరియస్ చర్చలను ఇతను కథకుడితో చేస్తుంటాడు. రంగుల దుస్తులతో, విభూతి రేఖలతో, చేత డప్పులతో ఇతను కథకునికి పాటలోనూ, చిందులోనూ తోడుంటాడు. బుర్రకథ ప్రదర్శనలో హాస్యం పంచేది మూడో వ్యక్తి. కథ తీక్షణంగా సాగుతుంటే జనానికి ఆసక్తి తగ్గిపోతుంది కాబట్టి.. ఇతను అవకాశం ఉన్నప్పుడల్లా హాస్యం పంచుతాడు. ప్రస్తుత నిత్య జీవితానికి సరిపడే విధంగా కబుర్లు చెబుతూ ముఖ్య కథకి అప్పుడప్పుడు అడ్డుకట్ట వేస్తున్నట్టు అనిపిస్తుంది గానీ అది కేవలం వినోదం కోసమే.

కళల్లోనే జీవిస్తున్నాం.. కళల్లోనే ముగిస్తాం..



కళనే నమ్ముకొని జీవిస్తున్నాం. వేరే పనులు తెలీదు. మా పూర్వీకుల నుంచి మాకు వస్తున్న కళాప్రదర్శన బుర్రకథలు చెప్పడమే. ఇటీవల కాలంలో బుర్రకథలకు ఆదరణ తగ్గడంతో మాకు కార్యక్రమాలు అరకొరగా వస్తున్నాయి. ప్రభుత్వం అందించే వృద్ధాప్య పింఛను ద్వారా కొంత సాయం పొందుతున్నాం.

– యడవల్లి దుర్గాప్రసాద్, బుర్రకథ కళాకారుడు, తాడేపల్లిగూడెం

కళలకు పునరుజ్జీవం కలిగించాలి



జానపద కళల్లో బాగా పురాతనమైనది బుర్రకథ. పద్మశ్రీ నాజర్ కృషితో బుర్ర కథకు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. నాజర్ చేసిన కళాసేవను గుర్తించిన ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు ఇచ్చి గౌరవించింది. నేటికాలంలో బుర్రకథ కళ కనుమరుగయ్యే స్థితికి చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కళలకు పునరుజ్జీవం కలిగించేలా చర్యలు తీసుకోవాలి.

– ఎల్ఆర్ కృష్ణబాబు, ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు, జంగారెడ్డిగూడెం

మా పెద్దల నుంచి నేర్చుకున్నాను..



నా తాత, తండ్రి బుర్రకథలే జీవనాధారంగా ముందుకు సాగారు. వారివద్దే ఈ కథను అభ్యసించాను. వారి బాటలోనే ముందుకు సాగుతున్నాను. బుర్రకథలకు గతంలోలా ఆదరణ ఉండటం లేదు. అయినా కళనే నమ్ముకున్న మేము కళను బతికించుకోవడం కోసం అరకొర ఆదాయాలతోనే ముందుకు సాగుతున్నాం.

– వీర్నాల పార్వతి, బుర్రకథ కళాకారిణి, ఏలూరు

తరువాతి తరం ఆసక్తి మళ్లుతోంది..



మా నుంచి విద్యను నేర్చుకొన్న మా తరువాత తరం వారు ప్రదర్శనలు లేకపోవడంతో వేరేవిధమైన ఉపాధిపై ఆధారపడుతున్నారు. కళను బతికించాలంటే ఆదరణ కొనసాగాలి. బతకడానికి అవకాశాలు లేకపోతే.. వేరే వృత్తుల్లోకి మళ్లిపోయే అవకాశముంది. ప్రభుత్వమే కళాకారులను ఆదుకోవాలి.

– వై.శ్రీనివాస్, తాడేపల్లిగూడెం

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ ల్యాండ్ ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్ చేయుటకు బిజినెస్ పార్టనర్స్ కావలెను. మీరు పెట్టిన పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషన్‌తో పాటు 12 నెలల కాలంలో తిరిగి అధిక రాబడితో కలిపి ఇవ్వబడును. సంప్ర: 91151 62636 [B-1197496]

PLOT FOR SALE

■ 352Sq.Yds,North-East Corner Residential Plot at Sairam Enclave, Beside Dr. Pinnamaneni Siddhartha Institute of Medical Sciences, Gannavaram is for SALE. 7207705666 [G-398]

■ ఒంగోలు-పొదిలి హైవే ఫేసింగ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు (గెస్ట్ హౌస్ స్విమ్మింగ్‌పూల్‌తో) 100 చ॥గ ॥ రూ. 2,50,000/- మాత్రమే. 10 సం॥ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్‌తో పండ్ల మొక్కలు (ఫ్రూట్స్) ద్వారా సం॥కి 5 నుండి 7 వేలు ఆదాయం ✆ 90143 80005 [B-2316]

అద్దెకు కలదు.

■ భీమవరం – తాడేరు రోడ్ లో గల 5 సెంట్లు స్థలంలో ఉన్న గోడౌన్ అద్దెకు లేదా అమ్మకానికి కలదు. సంప్ర: 9494726688 [P-749592]

■ ఏలూరులో అద్దెకు ఇవ్వబడును. ఏలూరు శనివారపుపేట, శ్రీరామనగర్-9వ రోడ్డులో 15000 sft గ్రౌండ్ + 3 ఫ్లోర్స్ బిల్డింగ్ (విడి విడి ఫ్లోర్స్ గా గాని, ఏక మొత్తంగా గాని) విద్యా సంస్థలకు, ఆఫీసులకు హాస్పటల్స్‌కు, హాస్టల్స్‌కు అనువైనది అద్దెకు కలదు. సంప్ర: 9441234626 [P-1144964]

HOUSE FOR SALE

■ 300 Sq.Yards, West Facing House for Sale. R.R.Peta, Gubbalavari Street, Eluru. Contact : 70324 09474 [V-1740]

■ RJY స్థానిక బొమ్మూరు నేతాజీనగర్ ST Ann's స్కూల్ రోడ్ నందు కంపార్ట్‌మెంట్ టైప్ సింగిల్ పోర్షన్లు కేవలం 6,50,000/-లకే అమ్మకం. ✆ : 70756 99344, 90002 54511 [R-5597]

■ శనివారపు పేట, ZP హైస్కూల్ వెనుక తూర్పు ఫేసింగ్ 153 గజాలు గల 4 ఇండిపెండెంట్ బిల్డింగ్స్ & 60 గజాలు GF, 1st ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకానికి కలవు. 9502751745, 9030150502 [G-6263]

COMMERCIAL BUILDING FOR SALE

■ ఏలూరు ఆర్. టి. ఎ. ఆఫీస్ వద్ద చొదిమెళ్ళలో డి.టి.సి.పి లేఅవుట్‌లో 153 గ॥లు స్థలంలో నిర్మించిన బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర: 99494 84286, 83418 46656 [P-1214652]

Services

■ వ్యక్తిగత, వ్యాపారం, వ్యవసాయ ఆస్తి, టేక్‌ఓవర్ లోన్, NPA కేసులు తక్కువ సిబిల్ స్కోర్ కూడా రుణానికి వర్తిస్తాయి. సంప్ర: 94630 26237 [T-P1750]

■ We Release your pledged gold బంగారం బ్యాంకుల్లో ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5668]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786685]

BUSINESS OFFER

■ HEALTHEEK కంపెనీవారు ఫార్మాసూత్ర, అగ్రి, హోమ్‌కేర్ ప్రోడక్ట్స్ ఏరియావైజ్ స్టాకిస్టు కావలెను. మరియు ఏరియా మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 7036980433 [G-781847]

■ పెట్టుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లి పేమెంట్, ఫోన్ : 9491996566. [H-793571]

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034974058 [H-792938]

■ పర్మినెంట్ బిజినెస్ వన్‌టైమ్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజీ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743603 [HA-5600]

HEALTH CARE

■ శృంగారం పట్ల ఆసక్తి తగ్గిందా? సమస్య ఏదైనా పరిష్కారం వుంది. డా॥ అశోక్ M.S. (Germany) సెక్సాలజిస్ట్ & సెక్స్ థెరపిస్ట్ ✆ 99126 88399, www.anticlimax.in [B-1201858]

Wanted

■ చింతలపూడి జహీర్‌మోటార్స్ (హీరో షోరూం) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్,మెకానిక్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర॥94915 94994 [P-1214654]

■ ప.గో.జిల్లా, తణుకు క్లాత్ షోరూంలో శారీస్ సెక్షన్ నందు అనుభవజ్ఞులైన సేల్స్‌మెన్స్, ఫ్లోర్ సూపర్‌వైజర్స్, షాపు మేనేజర్ వెంటనే కావలెను. సంప్ర॥ 98855 91188, 90525 81869. [P-2705]

■ ఏలూరులో శ్రీసర్వోదయ ఏజెన్సీ ఫర్నిచర్ షాపు నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం మరియు ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥98483 55649. [P-41]

■ తాడేపల్లిగూడెంలోని ప్రముఖ కాలేజి నందు సెక్యూరిటీ గార్డులు పురుషులు కావలెను. 8 గం. డ్యూటీ, జీతం: 9 వేలు, Q: 10th, వ: 20-48Y. సంప్ర: ✆ 85209 77729, 85209 77739 [B-786502]

■ రియల్ ఎస్టేట్ సంస్థలో ప్లాట్లు (వణుకూరు) ఫామ్ ల్యాండ్స్ (మైలవరం, మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏరియా) నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన టీమ్ లీడర్స్ కావలెను ✆ 95535 82789 [B-762877]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ ఏలూరు ప్రఖ్యాత గోల్డ్ షోరూంకి 10th, 5'8", 75Kg, 3 సం. అనుభవంగల సెక్యూరిటీ గార్డులు కావలెను. జీ: 16,500 PF, ESIలతో + ఫ్రీ మీల్స్, లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 94412 39336 [B-786503]

■ ఏలూరులోని మోర్ సూపర్ మార్కెట్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ : 11000/- 8H, EPF+ ESI కలవు. 9885295999, 9581952222 [G-395]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781909]

■ Wanted Service Technicians, Office Executives, Office boy for Ashok Leyland Service Dealer Contact: 8499017199, 9346004721 [G-397]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 83500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190580]

■ 150 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఆంధ్ర, తెలంగాణ ప్రతి జిల్లాలో మా బ్రాంచ్‌లో పనిచేయుటకు కావలెను. Bright Future కలదు. Age : 18-32సం॥. M/F, సంపాదన: 10-15kతో ప్రారంభం. సంప్ర : TS : ఫోన్: 79811 66439, ఫోన్: AP : 78662 43104 [V-10236]

■ లేపాక్షి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం. జీతం: 20K ఏజెంట్ కమీషన్ 5K. ఫోన్ : 9640300074 [HA-1019]

■ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెటింగ్ కొరకు LIC ఏజెంట్స్, MLM లీడర్స్, మార్కెటింగ్ పర్సన్స్. అన్నిప్రాంతాలలో డీలర్స్ కావలెను. సంప్ర: 8790087557 [H-792833]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792834]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కం॥లో నెలకు లక్షపైగా సంపాదించే అవకాశం. ఆసక్తి ఉన్నవారు సంప్ర: M/F టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ జాబ్స్ Ph: 9440787678, 6303727932 [HA-2554]

■ హైదరాబాద్‌లోని ఓల్డేజ్ హోం కొరకు రెసి॥ లేడీ కేర్‌టేకర్స్, రెసి॥ వంటవారు (వ. 35-40) & ఆయాలు కావలెను. మంచి జీతం, ఫ్రీ వసతి+ భోజనం. ఫోన్ : 9700006699, 7981467036 [H-793518]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, Rmp Dr. Q-5th-డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. ఫోన్ : 7995365999 [HA-1031]


■ భీమవరం ప్రముఖ హోటల్‌లో టిఫిన్స్, బిర్యానీ, చైనీస్, తందూరి, నార్త్ ఇండియన్స్, సౌత్ ఇండియన్స్ మాస్టార్లు జీతం:30,000 ఆపైన రిసెప్షనిస్టులు, బాయ్స్, సప్లయర్స్ జీ: 15,000 ఆపైన అనుభవాన్ని బట్టి. సంప్ర: 8886626276, 08816-222349 [P-696]

■ ప్రముఖ ఎయిర్ కంప్రెస్సర్స్ కంపెనీ వారికి 1) సర్వీస్ ఇంజనీర్స్ / మెకానిక్స్ 2) సేల్స్ ఇంజనీర్స్ / సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం గలవారు / ఫ్రెషర్స్ సంప్రదించండి. ✆ 98481 13083, 77805 26322, Mail: coastguru@gmal.com [B-1936]

■ సాయి స్వర్ణమోటార్స్ ఏలూరు హీరో షోరూం నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్స్ మరియు సేల్స్ ఎక్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు మంచి ఇన్సెంటివ్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. సంప్ర: సాయి స్వర్ణ మోటార్స్, ఎస్.ఆర్.పేట, ఏలూరు. సెల్ : 9390500639 [P-1214658]

■ హైదరాబాదులో మా ఇంట్లోనే ఉండి 3 సం॥లు పాప పనులు చేయుటకు ఒక స్త్రీ మరియు ఇంటి పనులు చేయుటకు ఒక స్త్రీ కావలెను. ఏ బాదర బందీ లేని 20 నుండి 45 సం॥లు వయస్సు గలవారు కావలెను. ✆ : 73968 44153, 88865 50044 [R-413]

■ RNK Agro chemicals requires fields sales executives any qualification fresh or 2yrs experiance location at West Godavari, Krishna, Nellore, East Godavari. Kindly send resume to hr@rnkrohit.com Call 9000558060 [HA-3359]



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందిం చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గడపగడపకు సంక్షేమం



పెనుగొండ (ఆచంట) : ఆచంటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

బాధితులకు 180 ఫోన్ల అప్పగింత



భీమవరంలో సెల్‌ఫోన్లు అందుకున్న వారితో ఎస్పీ రవిప్రకాష్

సాక్షి, భీమవరం: జిల్లాలోని పలు ప్రాంతాలోల్ వినియోగదారులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను ఫోన్ ట్రాకింగ్ టీమ్ ద్వారా మూడో విడతలో 180 ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్పీ యు.రవిప్రకాష్ చెప్పారు. శనివారం భీమవరంలోని ఎస్పీ కార్యాలయంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసిన ఫోన్లు అందజేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడారు. రికవరీ చేసిన సెల్‌ఫోన్ల విలువ సుమారు రూ.27 లక్షలు ఉంటుందన్నారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నవారు ఫిర్యాదు చేసేందుకు వాట్సాప్ నంబర్ 91549 66503 ఇవ్వడంతో అనేకమంది నుంచి ఫిర్యాదులు అందాయన్నారు. వీటి రికవరీ కోసం ఎస్సై డి.రామ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ టీమ్ ఇప్పటివరకు రూ.66.33 లక్షల విలువైన 442 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. బాధితులకు సెల్‌ఫోన్లను అందించిన అనంతరం సెల్‌ట్రాకింగ్ టీమ్ ఎస్సై రామ్‌కుమార్, హెచ్‌సీలు కుమార్, బి.శ్రీనివాస్, కానిస్టేబుళ్లు పాపారావు, ప్రసాద్, సుధారాణి, ఉమా మహేశ్వరరావు, మోహనరావు, భాస్కర్‌లను ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

అప్పు తీసుకుని పరారీ.. వ్యక్తిపై కేసు

రూ.25 కోట్ల మేర బాధితులకు టోకరా

గణపవరం: గణపవరంలో పలువురి వద్ద అప్పులు తీసుకుని పరారైన వ్యక్తిపై గణపవరం పోలీసులు కేసు నమోదు చేశారు. గణపవరానికి చెందిన పెదమల్లు అచ్యుత వెంకట సత్యరామకృష్ణ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెరుమాళ్ల వెంకట ఫణీంద్ర కుమార్ అనే వ్యక్తిపై, అతని బంధువులు బొండాడ వెంకటేశ్వరరావు, బొండాడ మల్లికార్జునరావు, పెరుమాళ్ల ఫణీంద్ర కుమార్ భార్య, అతని గుమస్తాలపై కూడా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇటీవల ఫణీంద్రకుమార్ దాదాపు రూ.25 కోట్ల మేర ప్రజల నెత్తిన శఠగోపం పెట్టి పరారయ్యాడు. వీరిలో ఎక్కువ మంది దగ్గర పెద్ద మొత్తంలో అప్పులు తీసుకున్నాడు. ఒక్కొక్కరు రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకూ అప్పులిచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇవికాక చిట్టీల పేరుతో మరి కొందరికి రూ.ఐదారు కోట్లకు పైగా టోపి వేసినట్లు చెబుతున్నారు. ఇతని వలలో 150 మంది వరకు చిక్కుకుని లబోదిబోమంటున్నారు. ఇప్పటికే కోర్టు ద్వారా దాదాపు 90 మందికి ఐపీ నోటీసులు అందినట్లు చెబుతున్నారు. అయితే శనివారం సత్యరామకృష్ణ అనే వ్యక్తి తనను చిట్టీలు పేరుతో మోసం చేసినట్లు ఫిర్యాదు చేయడంతో ఫణీంద్రపై కేసు నమోదైంది. ఇదే బాటలో మరికొందరు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు.

నేడు ఏలూరులో యూత్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలు

ఏలూరు రూరల్: ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఆదివారం 18వ ఏపీ యూత్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నామని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ, ఆర్గనైజేషన్ కార్యదర్శి డి.ప్రసాద్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఒక్కరోజు పాటు నిర్వహించే ఈ పోటీలు ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

నర్సాపూర్ బ్రాంచి, నర్సాపూర్, పశ్చిమ గోదావరి జిల్లా-534275

స్వాధీనత ప్రకటన (సింబాలిక్)

APPENDIX IV and (2) (రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

[illegible]

ప్రదేశం : నర్సాపూర్ బ్రాంచి
తేది : 20-02-2023

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంకరప్సీ, కోడ్ 2016 క్రింద లిక్విడేషన్‌లో ఉన్న గాయత్రి సీ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమ్మకానికి ప్రకటన

వేలం తేది మరియు సమయం: 04-03-2023 ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. వరకు

(ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

బిడ్ దాఖలుకు చివరి తేది 03-03-2023

ఆస్తుల వివరణ

క్ర. సం.	ఆస్తి వివరణ	రిజర్వు ధర	బయానా మొత్తం
1	JSRO గునిపూడి, భీమవరం వద్ద నమోదైన డాక్యుమెంట్ నం.3276/2016 తేది: 23-06-2016 ప్రకారం మెసర్స్ గాయత్రి సీ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు వారు దాని డైరెక్టర్ శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ తండ్రి నేరెళ్ళ వెంకట రామమోహన్ రావుకు స్వంతమైన స్థిరాస్తి. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం వద్దగల R.S.No.110/1లోని ఎ.1.00 సెంట్లు లేదా 4840 చ.గజాల విస్తీర్ణం గల వ్యవసాయ భూమి (జిరాయితీ-పల్లం) (ఖాళీ భూమి) యావత్తు సరిహద్దులు:- ఉత్తరం: శ్రీ కొప్పర్తి నాగేశ్వర రావు భూమి, తూర్పు: శ్రీమతి ఎపుటూరి బాపాయమ్మ భూమి, పశ్చిమం: శ్రీ గాధిరాజు జానకి రామారావు మరియు కృష్ణంరాజు భూమి, దక్షిణం: 40 అడుగుల రోడ్డు.	రూ. 67.35 లక్షలు	రూ. 3.37 లక్షలు
2	JSRO గునిపూడి, భీమవరం వద్ద నమోదైన డాక్యుమెంట్ నం.3275/2016 తేది: 23-06-2016 ప్రకారం మెసర్స్ గాయత్రి సీ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు వారు దాని డైరెక్టర్ శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ తండ్రి నేరెళ్ళ వెంకట రామమోహన్ రావుకు స్వంతమైన స్థిరాస్తి. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం వద్ద గల R.S.No.111/1లోని ఎ.2.20 సెంట్లు లేదా 10648 చ.గజాల విస్తీర్ణంగల వ్యవసాయ భూమి (జిరాయితీ-పల్లం) (ఖాళీ భూమి) యావత్తు, సరిహద్దులు:- ఉత్తరం: శ్రీ గాధిరాజు శ్రీహరి రాజు భూమి, తూర్పు: శ్రీ గంధం గంగాచలం భూమి, పశ్చిమం: కొల్ల నాగేశ్వర రావు భూమి, దక్షిణం: 40 అడుగుల రోడ్డు.	రూ. 148.20 లక్షలు	రూ. 7.41 లక్షలు
	మొత్తం (ఎ.3.20 సెంట్లు) విలువ	215.55	10.78

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు దిగువ విధంగా ఉన్నాయి:


1. బిడ్డర్లు రిజర్వు ధర కంటే తక్కువ విలువకు బిడ్ వేయరాదు. బిడ్డర్లు రూ.1 లక్ష కనీస ఇంక్రిమెంటల్ మొత్తం ద్వారా లేదా ఈ మొత్తంలోని గుణకాలలో వారి బిడ్‌ను పెంచుకోవచ్చును.
2. ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా" "అక్కడ ఏమున్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" ప్రాతిపదికన ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నిర్వహించబడును.
3. ఆస్తుల వివరాలు, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మరియు అండర్‌టేకింగ్ ఫారమ్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలు కలిగిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ డాక్యుమెంట్ https://www.bankeauctions.com/ వెబ్‌సైట్‌లో లభిస్తుంది. సంప్రదించండి: శ్రీ B.M. గాంధీ, మొబైల్: 9700333933, ఇ- మెయిల్ ఐడి: telangana@c1india.com (ఆన్‌గోయింగ్ టు ది లింక్ https://www.bankeauctions.com.)
4. పైన షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను కాగోరు బిడ్డర్లు తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి వివరాలకు సంప్రదించండి: శ్రీ V.S.V. సత్యనారాయణ (మొబైల్ 9440836500/8885552284), శ్రీ K. రత్నకుమార్ (మొబైల్ 9052822370)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 26-02-2023

సం/- K. శ్రీనివాస్
గాయత్రి సీ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్
Regd:No.IBBI/IPA-003/IP/N-00237/2019-2020/12840

సొంతింటి నిర్మాణం...కలసాకారం

- జగనన్న లే అవుట్లలో వేగంగా గృహ నిర్మాణాలు
- ఇప్పటికే కొన్ని ఇళ్ల నిర్మాణాల పూర్తి
- గృహ ప్రవేశాలు చేసిన లబ్ధిదారులు



కొండేపాడులో జగనన్న లే అవుట్‌లో గృహ నిర్మాణాలు

పెంటపాడు: పేదల సొంతింటి కల జగనన్న ప్రభుత్వం సాకారం చేస్తోంది. అర్హులందరికి స్థలాల పంపిణీతో పాటు, సొంత స్థలం కలిగిన ఇళ్లు నిర్మించుకోలేని పేదలకు ప్రభుత్వం పక్కా గృహాలను మంజూరు చేస్తోంది. దీంతో మండలంలో జగనన్న కాలనీలు కొత్త ఊళ్లుగా రూపుదిద్దుకొంటున్నాయి. ఎన్నో ప్రభుత్వాల్లో లేని ఈ అవకాశం పేదలకు సాకారం కావడంతో లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారు. దీంతో పాటు, కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం మెరక పనులు, రోడ్లు, తాగునీరు, విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటుతో పాటు, ఇతర సౌకర్యాలను సమకూర్చారు. నిత్యం ప్రత్యేకాధికారి పర్యవేక్షణంలో ఈ పనులు అధికారులు వేగవంతం చేసారు. ఉగాదినాటికి లక్ష్యం పూర్తి చేసే క్రమంలో ఇంకా పనులు మొదలు పెట్టని (ఎన్ఎస్) గృహనిర్మాణ పనులు కూడా ఊపందుకున్నాయి. గత డిసెంబర్‌లో పూర్తి చేసుకొన్న గృహాల్లో జనవరి, ఫిబ్రవరి మంచి ముహూర్తాలు ఉండటంతో భారీగా గృహప్రవేశాలు కూడా చేసారు. మండలంలో 26 జగనన్న లే అవుట్‌ల్లో 1378 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించింది. అదేవిధంగా సొంత స్థలాలు ఉన్న 963 మందికి గృహాలు మంజూరు చేసారు. మండలంలో పునాది, బేసిమెంట్, రూఫ్ స్లాబ్ లెవిల్‌లో పూర్తైనవి 819 గృహాలు ఉన్నాయి. పలు కారణాల వల్ల 563 మంది ఇంకా ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదు. 989 సొంత స్థలాలకు గాను 904 మంది గ్రౌడింగ్ పూర్తి చేసారు. ఇప్పటి వరకు ఇంటి నిర్మాణాల కోసం ప్రభుత్వం రూ. 6 కోట్లు77 లక్షల 46 వేల 787ల సొమ్ము విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది.

సబ్సీడీపై నిర్మాణ సామాగ్రి:
ఇంటి నిర్మాణం విషయంలో పేదలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. సిమ్మెంట్, ఇసుక, స్టీల్ వంటి నిర్మాణసామాగ్రిని సబ్సీడీపై ప్రభుత్వమే అందిస్తోంది.

సకాలంలో బిల్లులు:
ఇప్పటివరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసినంత మేరకు లబ్ధిదారుల ఇంటి నిర్మాణం కుంటుపడకుండా బిల్లులు సకాలంలో చెల్లిస్తోంది. దీంతో పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ సామాగ్రికి మినహాయించి మిగిలిన మొత్తాన్ని మూడు దశల్లో బిల్లులుగా లబ్ధిదారులకు చెల్లిస్తున్నారు. ఇసుకను కూడా ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేస్తోంది.

అధికారుల నిత్యం పర్యవేక్షణ:
లబ్ధిదారుడు సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొనేలా అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో గృహనిర్మాణశాఖ డీఈ, ఏఈలతో పాటు, ప్రత్యేకాధికారులు సచివాలయ సిబ్బంది దీనిపై ప్రత్యేకంగా రివ్యూ చేస్తూ, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణాలు నీటి సరఫరా వల్ల ఇబ్బందులు తలెత్తకుండా బోర్లు వేయించారు. దీంతో పాటు, ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వమే రుణాలు ఇప్పిస్తోంది. డ్వాక్రాలో సభ్యులైన వారికి వ్యక్తిగత రుణాలు, బ్యాంకు రుణాలు అందించడంతో నిర్మాణాలు వేగంగా పుంజుకుంటున్నాయి.

జగనన్నకు రుణపడి ఉంటాం



ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న దయ వల్ల ఇంటిస్థలం వచ్చింది. అనంతరం పక్కా గృహం కట్టుకొనేందుకు కూడా రుణం మంజూరైంది. ఎంతో కాలం నుంచి అద్దె ఇంట్లో నివసిస్తున్నాం. చాలా కాలం అనంతరం మాకు ఇళ్లు రావడం సంతోషంగా ఉంది. జీవితాంతం జగనన్నకు రుణపడి ఉంటాం.

– గుబ్బల వెంకటలక్ష్మి, బి.కొండేపాడు, లబ్ధిదారురాలు

సొంతింటి కల నెరవేరింది



ఎన్నో ప్రభుత్వాలు చూసాం. ఇప్పటివరకు ఇంటిస్థలం, నిర్మాణానికి సొమ్ములు ఇచ్చి ఎవరూ ఆదుకోలేదు. జగనన్న వల్ల మా కల నెరవేరింది. ఇలా జరుగుతుందని కలలో కూడా అనుకోలేదు. జగనన్న మా ఇంటి వెలుగు అయ్యాడు.

– కేదరాసి వెంకట నాగేశ్వరమ్మ, కొండేపాడు, లబ్ధిదారురాలు

ప్రథమస్థానం కోసం కృషి



జిల్లాలో పెంటపాడు మండలం ఇప్పటి వరకు ద్వితీయ స్థానంలో ఉంది. దానిని కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, హైసింగ్ అధికారులు, తాపీమేస్త్రీలతో మాట్లాడి ఇళ్లు నిర్మించుకొనేలా మోటివేషన్ క్లాసులు నిత్యం నిర్వహిస్తున్నాం.

– కేవీవీఎస్ ప్రసాద్, డీఈ హౌసింగ్ గూడెం నియోజకవర్గం

క్లుప్తంగా

ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



విలేకర్లతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు

తాడేపల్లిగూడెం: హైకోర్టు ఆదేశాల మేరకు నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు శనివారం విలేకర్ల సమావేశంలో కోరారు. నిర్దేశించిన విషయాలతో పాటు , ఖ్వాజీ జ్యుడీషియల్ (రెవిన్యూ సంబంధ) సమస్యలు, పన్నుల సంబంధ సమస్యలు, అసైన్డ్ ల్యాండ్, పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించిన సమస్యలను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ



మంచిలిలో దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ చేస్తున్న తణుకు డిపో సిబ్బంది

అత్తిలి: మంచిలి గ్రామ సచివాలయం వద్ద దాత సహకారంతో దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్‌లను శనివారం అందజేసారు. గ్రామానికి చెందిన గొట్టుముక్కల వెంకటసోమరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు సత్యనారాయణరాజు ఆర్థిక సహకారంతో తణుకు ఆర్టీసీ డిపోనుంచి 40 మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ చేసారు. బస్‌పాస్‌లకు ఆర్థిక సహకారం అందించిన సత్యనారాయణరాజుని డిపో మేనేజర్ పీఎస్‌వీఎం సత్యనారాయణమూర్తి, దివ్యాంగ మహాసంఘటన రాష్ట్ర అధ్యక్షుడు నండూరి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తణుకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్‌లాల్, సర్పంచ్ చింతారామారావు, దివ్యాంగ మహా సంఘటన్ అత్తిలి మండల అధ్యక్షుడు కొల్లాటి వెంకటేశ్వరరావు, గ్రామాధ్యక్షుడు పసుపులేటి అప్పారావు, దివ్యాంగులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలి



పోలీసు ఐలాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న మహిళలు

తాడేపల్లిగూడెం: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ శనివారం ఐద్వా ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగాయి. ఐద్వా ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులు, పోరాటాల చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

తాడేపల్లిగూడెం: ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని డీఎం యేలూరి సత్యనారాయణమూర్తి చెప్పారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమం సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రయాణీకులు ఇచ్చిన సలహాలు, సూచనలకు ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు. ప్రయాణీకులు ఎక్కువ మంది స్పందించడం ఆనందంగా ఉందన్నారు. కార్గో వినియోగదారుల నుంచి స్పందన అధికంగా వచ్చిందన్నారు. ఈ సేవల్లో బైపాస్ సర్వీసులను పట్టణంలోకి తీసుకురావడం, కొత్త సర్వీసులు, నడపడం వంటి వాటిపై ఫోన్‌లు వచ్చాయన్నారు.

కానిస్టేబుళ్లకు ఎస్పీ అభినందనలు



కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

తణుకు: పలు నేరాలకు సంబంధించి కేసుల పరిష్కారంలో విశేష ప్రతిభ చూపిన పలువురు కానిస్టేబుళ్లను ఎస్పీ యు.రవిప్రకాష్ అభినందించారు. ఈ మేరకు భీమవరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో తణుకు పట్టణ కానిస్టేబుళ్లు అక్బర్, అన్వర్, మహేష్‌లను ఎస్పీ అభినందించి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఇటీవల జిల్లాలో జరిగిన వివిధ నేరాల్లో వీరు విశేష ప్రతిభ చూపినట్లు ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా తణుకు సీఐ సీహెచ్ ఆంజనేయులు, తోటి సిబ్బందిని అభినందించారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

తణుకు టౌన్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఈబీ సీఐ ఆర్ సత్యవతి చెప్పారు. శనివారం తణుకులోని శ్రీ మారుతీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మాదక ద్రవ్యాల నిరోదక చర్యలపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు డ్రగ్స్ వినియోగం వలన సమాజంలో జరుగుతున్న అసాంఘీక కార్యకలాపాలపై వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో డ్రగ్స్ నిర్మూలనకు సంబంధించిన కమిటీ ని ఏర్పాటు చేశారు. ఎస్ఐ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎన్ కనకయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



పెంటపాడులో విద్యార్థినుద్దేశించి మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్

పెంటపాడు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మండల ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాస్ తెలిపారు. శనివారం సాయంత్రం పెంటపాడు ప్రభుత్వ పోస్టు బేసిక్ స్కూల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్యవివాహాల నిరోదంపై పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూసిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు, పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ బాల్యంలోనే వివాహాలు చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్ర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. ప్రధానంగా విద్యార్థినులు బాగా చదువుకొని సమాజంపై అవగాహన పొందాలన్నారు. తహసీల్దార్ జీవీ శేషగిరిరావు, ఎంపీడీవో దామోదరరావు, ఐసీడీఎస్ సీడీపీవో టీఎల్ సరస్వతిలు బాల్యంలో సమస్యలు, రక్తహీనత, తదితర విషయాలపై విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సీహెచ్‌కే దుర్గాభవాని, సీహెచ్ దుర్గాభవాని, సీహెచ్‌వో సుజాత, పెంటపాడు ఏఎస్సై ఉమామహేశ్వరి, ఎంఎస్‌కే లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిరోధానికి సిబ్బంది కృషి చేయాలి
అత్తిలిలో : బాలికలలో శారీరక, మానసిక ఎదుగుదల లేకుండా వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం శ్రీదేవి అన్నారు. అత్తిలి మండలం బల్లిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం బాల్యవివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ ఎం శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి, జీవితంలో వివిధ రంగాల్లో ఉన్నత పదవుల్లో స్థిరపడాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుకువెళ్లి, తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల్యవివాహాలు వల్ల కలిగే దుష్పరిణామాలు, బాల్యవివాహ నిరోధక చట్టం 2006, పోక్సోచట్టం 2012, పోక్సో సవరణ చట్టం 2019పై అవగాహన కల్పించారు. కౌమార పిల్లల మానసిక, శారీరక స్థితులను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైఎస్సార్ సీఎం దత్, ఉపాధ్యాయునిలు మేడపాటి సుజాతదేవి, ఎస్‌కే షర్మిల, మహిళా సంరక్షణ అధికారిణి స్వప్నశ్రీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పండాకు తెగులు నివారణకు చర్యలు చేపట్టండి



తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం గ్రామంలో వరి చేలను పరిశీలిస్తున్న ఏవో ప్రసాద్

తాడేపల్లిగూడెం రూరల్: వరిలో అగ్గితెగులు, పండాకు తెగులు ఎక్కువగా కనిపిస్తోందని, దీని నివారణకు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్ సూచించారు. శనివారం మండలంలోని కొమ్ముగూడెం, వీరంపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించి వరి చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో ప్రసాద్ మాట్లాడుతూ పీఆర్ 126, ఎస్ఎల్-10 రకాల్లో ఈ తెగులు ఉధృతి కనిపిస్తోందన్నారు. పండాకు తెగులు నివారణకు జింక్ సల్ఫేట్ 400 గ్రాములు లేదా చిలామిన్ 100 గ్రాములు కిలో యూరియాతో కలిపి ఎకరాకు పిచికారి చేయాలన్నారు. అగ్గితెగులు నివారణకు ఐసోప్రోతాయోలిన్ 300 ఎంఎల్ మందు ద్రావణాన్ని ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. ఆదివారం కూడా రైతులకు ఈ-కేవైసీ చేస్తారని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూర్పని రామకృష్ణ, వీహెచ్ఏ ధర్మరాజు, సాయి, రాము, ఏఈవో మాధవ్ వర్మ ఉన్నారు.

హెల్మెట్ వాడకపోతే చర్యలు తప్పవు



హెల్మెట్ కొనుగోలు చేయిస్తున్న సీఐ ఆంజనేయులు

తణుకు: పట్టణంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించినప్పటికీ వాహనదారుల్లో మార్పు రాకపోవడంతో చర్యలకు ఉపక్రమించినట్లు తణుకు సీఐ సీహెచ్ ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం తణుకు నరేంద్ర సెంటర్‌లో నిర్వహించిన హెల్మెట్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. గత కొన్ని నెలలుగా హెల్మెట్ వినియోగించాలని అవగాహన కల్పించామని ఇప్పటికీ మార్పు రాని వాహనదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మొత్తం 115 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అక్కడికక్కడే సుమారు 50 మంది చేత హెల్మెట్లు కొనుగోలు చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురం లే అవుట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

తాడేపల్లిగూడెం రూరల్: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ప్రత్యేకాధికారి దుర్గేష్ తెలిపారు. తాడేపల్లిగూడెం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో జగనన్న లే అవుట్‌ల్లో ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు వాతావరణం అనుకూలంగా ఉందని, ప్రభుత్వం తరుపున ఇళ్లు నిర్మించుకునేవారికి వెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉగాది లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. అనంతరం మారంపల్లి గ్రామంలో ఇళ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఇంటి నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో వేణుగోపాల్, హౌసింగ్ డీఈ కేవీవీఎస్.ప్రసాద్, ఏఈ వైవి.వెంకట్రావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు, ఎమ్పీటీసీ నార్ని రవికాంత నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ సరిపల్లి కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ కల్లేపల్లి కృష్ణంరాజు పాల్గొన్నారు.

ఎలుకల మందు పంపిణీ

అత్తిలి: మండలంలోగల రైతు భరోసా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం శనివారం నిర్వహించామని మండల వ్యవసాయ శాఖాధికారి టీకే రాజేష్ చెప్పారు. అత్తిలి మండలంలోని 20 రైతు భరోసా కేంద్రాల్లో 69 కిలోల ఎలుకల మందును నూకలలో కలిపి రైతులకు అందజేసామని తెలిపారు. విషపు ఎరను 10 గ్రాముల చొప్పున గుర్తించిన ఎలుక బొరియల్లో ఉంచాలని, రైతులందరూ ఒకేసారి సామూహికంగా ఎలుకల నిర్మూలన చేసినట్లయితే ఫలితాలు బాగుంటాయన్నారు.ఈవిషపు ఎరను తిన్న ఎలుక మూడు రోజుల్లో చనిపోతుందన్నారు. రైతులు 15 రోజుల అనంతరం ఒకసారి ఎలుకల ఉధృతిని అంచనా వేసి మరలా విషపు ఎర పొట్లాలను ఉంచినట్లయితే సమర్థవంతంగా ఎలుకల నిర్మూలన చేయవచ్చని చెప్పారు.ఏఈఓ అరుణకుమారి, పాల్గొన్నారు.

వృద్ధులకు అందుబాటులో ఉచిత న్యాయసేవలు



తణుకులో వృద్ధులకు మొక్కలు అంజేస్తున్న న్యాయమూర్తి ఏవీ నాగరాజు

తణుకు అర్బన్: వృద్ధులు తమకు అందుబాటులో ఉన్న చట్టాలను సద్వినియోగపరచుకొని ఉచిత న్యాయసేవలు పొందవచ్చని ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏవీ నాగరాజు అన్నారు. శనివారం సంధ్యాజ్యోతి వృద్ధాశ్రమాన్ని న్యాయమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వారసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఉచిత న్యాయసేవలకు న్యాయస్థానాన్ని సంప్రదించవచ్చని స్పష్టం చేశారు. అనంతరం వృద్ధులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, సీనియర్ న్యాయవాది డి.రాధమ్మ, డి.రవికుమార్, డి.పద్మావతి, ఎంఎల్ఎస్‌సీ నామినేటెడ్ మెంబరు కౌరు వెంకటేశ్వర్లు, ప్యానల్ లాయర్స్ కె.మునిస్వామి, ఏవీ సత్యనారాయణ, ఎ.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నడవలేని మహిళకు మానవత సహాయం



పైడిపర్రులో మహిళకు వాకర్‌ను అందజేస్తున్న మానవత సంస్థ సభ్యులు

తణుకు టౌన్: అనారోగ్యంతో నడవలేని మహిళకు తణుకు మానవత సంస్థ సభ్యులు రూ. 5 వేల ఆర్థిక సహాయంతో పాటు నడవడానికి వీలుగా ఉండే వాకర్‌ను బహూకరించినట్లు ఆసంస్థ అధ్యక్షుడు ఆలపాటి సుబ్బారావు తెలిపారు. శనివారం సాయంత్రం తణుకు పైడిపర్రు ప్రాంతానికి చెందిన గిరిజాల వరలక్ష్మీ అనే మహిళ అనారోగ్యంతో నడవలేని స్థితిలో వుండటాన్ని గమనించిన మానవత సంస్థ సభ్యులు నడవడానికి వీలుగా వుండే వాకర్, వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత కార్యదర్శి కే సత్యనారాయణ, ఎస్‌వీ సతీష్ బాబు, రమణమూర్తి, బందకవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ వైద్యసేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



వల్లూరుపల్లి గ్రామంలో వృద్ధురాలికి వైద్యపరీక్షలు చేస్తున్న ముదునూరు వైద్యాధికారి కిరణ్మయి

పెంటపాడు: ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ వైద్యసేవలు ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముదునూరు వైద్యాధికారిణి డా.కిరణ్మయి పేర్కొన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా శనివారం వల్లూరుపల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, మంచానికే పరిమితమైన వృద్ధులకు, దీర్ఘకలిక రోగులకు డాక్టర్ కిరణ్మయి బీపీ, షుగర్, హెచ్ బి పరీక్షలు చేసారు. వృద్ధులకు మందులు అందించారు. రక్తం తక్కువ ఉన్న గర్భిణీలకు పోషక పదార్థాలు కలిగి ఉన్న ఆహారాన్ని తినడం వల్ల రక్త వృద్ధిపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంగేటి రామరావు, కార్యదర్శి రామారావు, 104 వైద్యాధికారి సురేష్, సూపర్‌వైజర్ మోహనరావు, ఆరోగ్యకార్యకర్త మెర్సి, ఏఎన్ఎం సత్యవతి, అంజనీకుమార్, రమణ, ఆశాకార్యకర్తలు, 104 డీఈవో మహేష్, పాల్గొన్నారు.

ఉగాదిలోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

తణుకు టౌన్: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తణుకు మండల గృహ నిర్మాణ ప్రత్యేక అధికారి పీ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం తణుకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ అధికారులు, గృహ నిర్మాణ శాఖా సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్మాణం వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్, ఎంపీడీవో టీఎస్‌మూర్తి, గృహ నిర్మాణ ఏఈ వెంకటరెడ్డి, క్లస్టర్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

తాడేపల్లిగూడెం: 90102 23729, 90100 68395, 63097 62918
తణుకు: 90108 43311, 90100 51493

Office mail : tpgadvt@gmail.com

అమృతమూర్తికి అశ్రునివాళి



శ్రీమతి వెలగల సావిత్రి గారు
పేకేరు, ఇరగవరం మండలం, మరణం : 17.02.2023
భర్త : వెలగల రామకృష్ణారెడ్డి (లేటు)

కుమారులు - కోడళ్ళు : వెలగల వెంకటరామారెడ్డి - కాశీలక్ష్మి
మరిది - తోటికోడలు : వెలగల వెంకటరెడ్డి (లేటు) - అచ్చయ్యమ్మ

మనిమనవలు - మనిమనవరాండ్రు : వెలగల చంద్రవేణి, వెలగల ఆదిసత్యనారాయణరెడ్డి, కర్రి భానుప్రభ, సత్తి లక్ష్మి లలిత, కర్రి సత్యనారాయణరెడ్డి, కర్రి హరీష్‌కుమార్ రెడ్డి, సత్తి శశికార్తిక్ రెడ్డి, మల్లిడి శ్రీనితిన్‌రెడ్డి, గొలుగూరి వెంకటకార్తీక్‌రెడ్డి, కర్రి అశ్రిత, గొలుగూరి రవిసిద్ధార్థ్ రెడ్డి, సత్తి ఆద్య, వెలగల వినయ్‌కాశి రెడ్డి, కొవాల రియన్ రెడ్డి, కొవాల రియ

కుమార్తెలు - అల్లుళ్ళు : గొలుగూరి నాగమణి - సత్యనారాయణరెడ్డి, సత్తి ధనలక్ష్మి - సత్యనారాయణరెడ్డి, మల్లిడి సురేఖ - నారాయణరెడ్డి

పెదకర్మ : ది.27-02-2023 సోమవారం పేకేరులో మా స్వగృహము నందు జరుగును.